ప్రజాశక్తి
శుక్రవారం 17 జనవరి 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



కార్పొరేషన్‌లో నూతన సంస్కరణలు : పొంగూరు

ప్రజాశక్తి-నెల్లూరు :దేశంలో ఎక్కడా లేనివిధంగా పట్టణాభివద్ధి టౌన్ ప్లానింగ్ విభాగాల్లో నూతన సంస్కరణలను రాష్ట్రంలో అమలు చేస్తున్నామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. గురువారం నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాల యంలో కలెక్టర్ ఆనంద్, ఎస్పి కష్ణ కాంత్, మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు తదితరులతో కలిసి సమీక్ష నిర్వహించారు.మంత్రి నారాయణ మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల్లో టౌన్ ప్లానింగ్ విభాగాల్లో అనుసరిస్తున్న పద్ధతులను పరిశీలించి రాష్ట్రంలో సంస్కరణలను చేపట్టామన్నారు. ఎవరి మీద ఎటువంటి కక్ష సాధించాలని ఉద్దేశం తమకు లేదన్నారు. లేఔట్ యజ మానులు, వ్యాపారులు అన్ని అనుమతులు తీసుకుంటే, పన్నులు జీఎస్టీ తదితరాల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరు తుందన్నారు. ఆర్‌డిఒ అనూష , టౌన్ ప్లానింగ్ అధికారి హిమబిందు ఉన్నారు.

అంబరాన్నంటిన 'ఏటి పండుగ'

హాజరైన పురపాలక శాఖా మంత్రి నారాయణ - భారీగా తరలొచ్చిన జనం

ప్రజాశక్తి-నెల్లూరు

అన్నదమ్ములు, కుటుంబ సభ్యుల మధ్య బంధాలు బలపడేందుకు ఏటి పండుగ వంటి కార్యక్రమాలు దోహదపడతాయని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. గురువారం పెన్నా నది ఒడ్డున జరిగే గొబ్బెమ్మల నిమజ్జనోత్సవం (ఏటి పండుగకు) సంబంధించిన ఏర్పాట్లు ఆయన దగ్గరుండి క్షుణ్ణంగా పరి శీలించారు. మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఏటి పండుగను ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు.గొబ్బెమ్మ నిమజ్జనోత్సవం పండుగలో నగరం నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి లక్షలాదిగా భక్తులు పాల్గొనే అవకాశమున్నందున ఎటువంటి ఘటనలకు తావివ్వకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. పెన్నా నదిలో అవసరాన్ని బట్టి నీటిని విడుదల చేయాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించామన్నారు. పండుగ సందర్భంగా ఇక్కడకు విచ్చేసిన ప్రతి ఒక్కరిని ఆలరింప చేసేందుకు సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందుకు తగిన విధంగా వేదికను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఇరిగేషన్ ముని స్పల్ పోలీస్ తదితర శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చక్కగా చేశారని మంత్రి ప్రత్యేకంగా అబి నందించారు.నిన్న నవాబుపేట లో కనుమ పండుగ సందర్భంగా జరిగిన పొట్టేటర్వేట తెప్పోత్సవానికి లక్షలాదిమంది భక్తులు విచ్చేసారని, గతంలో తాను మంత్రిగా ఉన్న సమ యంలో బురద మయంగా ఉన్న కాలువకు అప్పటి మేయర్ అబ్దుల్ అజీజ్ సహ కారంతో ఘాట్లను నిర్మించి సుందరంగా తీర్చిదిద్దామని గుర్తు చేశారు. టిడిపి సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ఉన్నారు

కోటి దాటిని టిడిపి సభ్యత్వాలు : అజీజ్

ప్రజాశక్తి-నెల్లూరు

సభ్యత్వాలలో కోటి మైలురాయి దాటిటిడిపి చరిత్ర సష్టించిందని ఎపి వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. టిడిపి పార్టీ సభ్యత్వాలు కోటి దాటడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే 1 కోటికి పైగా ప్రజలు పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకొని టీడీపీ పట్ల వారికి ఉన్న విశ్వ సనీ యత, విధేయతను చూపారన్నారు.టిడిపి సభ్యత్వ నమోదు 19వ తేదీ వరకు చేసుకోవచ్చున్నారు.

కోడి పందెం రాయుళ్ళు అరెస్టు

ప్రజాశక్తి -సైదాపురం

మండల పరిధిలోని అనంతమడుగులో గురువారం కోడి పందేలను నిర్వహిస్తున్నారన్న సమాచారం తెలుసుకున్న ఎస్ కాంతి కుమార్ తన సిబ్బందితో కలిసి దాడి చేశారు. దుగురిని అదుపులోకి తీసుకున్నారు. కోడి, రూ. 4,600 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎస్ఐ కాంతి కుమార్ తెలిపారు.

కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ లో మహిళలకు ఉచితంగా గర్భాశయ ముఖ ద్వారపు క్యాన్సర్ పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నట్లు క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ సెంటర్ హెడ్ డాక్టర్ బింధురెడ్డి వెల్లడించారు. సామాజిక బాధ్యతలో భాగంగా క్యాన్సర్ పై అవగాహన, నివారణే లక్ష్యంగా మెడికవర్ హాస్పిటల్స్ దేశ వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. అందులో భాగంగా ఈ జనవరి నెలను సర్వైకల్ క్యాన్సర్ అవగాహన నెలగా పాటిస్తూ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలకు ఈనెల 31వ తేదీ వరకూ రూ.5100/-ల విలువైన సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. దీనికి సంభందించిన పోస్టర్ ను గురువారం కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వారి నివాసంలో ఆవిష్కరించారు. ఎంఎల్ఏ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మెడికవర్ హాస్పిటల్ బందాన్ని అభినందించారు. మంచి కార్యక్రమం చేపట్టారంటూ కొనియాడారు. అనంతరం డాక్టర్ బింధురెడ్డి మీడియాతో మాట్లాడుతూ 25 ఏళ్ల వయస్సు నుండి 65 ఏళ్ల మహిళలకు గర్భాశయ ముఖ ద్వారపు క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్) వచ్చే అవకాశం ఉందన్నారు. దుర్వాసనతో కూడిక వైట్ డిశ్చార్జ్ అవుతున్నా, క్రమం లేకుండా రుతు క్రమం అవుతున్నా అది సర్వైకల్ క్యాన్సర్ లక్షణంగా పరిగణించి వెంటనే వైద్యులను సంప్రదించి స్క్రీనింగ్ పరీక్షలు చేయిం చుకుంటే చికిత్స ద్వారా నివారణ సాధ్యమని డాక్టర్ బింధు రెడ్డి వెల్లడించారు. సర్వైకల్ క్యాన్సర్ రాకుండా టీకా కూడా అందుబాటులో ఉందన్నారు. మెడికవర్ హాస్పిటల్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ యశ్వంత్ రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ సతీష్ బాబు, పిఆర్వో చందు వర్మ, ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి తనయుడు డాక్టర్ అర్జున్ రెడ్డి, టిడిపి నేత రవీంద్ర రెడ్డి పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

సోలార్ విద్యుత్ వైపు అడుగులు

ప్రజాశక్తి-నెల్లూరు

హెల్తీ,వెల్తీ,హ్యాపీ స్వర్ణ ంధ్రప్రదేశ్ లక్ష్యం లో భాగంగా సోలార్ విద్యుత్ వ్యవస్థ వైపు అందరూ అడుగులు వేయాలన్నదే ముఖ్యమంత్రి ఆశయం అని ఆ విధంగా మనం అడుగులేస్తే విజన్ -2047 లో భాగస్వాములు కావాలని సూపరింటెండింగ్ ఇంజనీర్ వి. విజయన్ పిలుపు నిచ్చారు. గురువారం విద్యుత్ భవన్ లోని తన ఛాంబర్ లో సూపరింటెండింగ్ ఇంజనీర్ వి. విజయన్ జిల్లా , నగర, రూరల్ డివిజన్ అధి కారులతో సూర్య ఘర్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పునరుత్పాదక ఇందన వినియోగం, ఉత్పత్తిపై ఎక్కువగా దష్టి సారించిందన్నారు. అందులో భాగంగా ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్తీ బిజిలీ యోజన పథకాన్ని అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు. ఇండ్ల పైకప్పుల(రూఫ్ టాప్)రోఫ్ పై సౌర పలకలు ఏర్పాటు చేసుకొని ఇంటి అవసరాలకు తగ్గ విద్యుత్తును ఉత్పత్తి చేసుకునేలా ప్రోత్సాహిం అందిస్తుందన్నారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టౌన్ ఎం. శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రూరల్ సోమశేఖర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కన్స్ట్రక్షన్ పరంధామయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ట్రాన్స్ఫార్మర్స్ లక్ష్మీ నారాయణ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ అశోక్, సునీల్, కిరణ్,భాను నాయక్, రాము, మునీంద్ర, టౌన్ రూరల్ డివిజన్ అసిస్టెంట్ ఇంజనీర్లు సోలార్ వెండర్స్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఇ

ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి : సిపిఎం

ప్రజాశక్తి -గుడ్లూరు :గుడ్లూరు మండలంలోని చేవూరులో నేషనల్ హైవే క్రాసింగ్ దగ్గర పెద్ద ఎత్తున ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ ప్రమాదాలను నివారించాలంటే, ఫ్లై ఓవర్ బ్రిడ్జి వెంటనే నిర్మించాలని సిపిఎం చేవూరు గ్రామ శాఖ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. సోమవారం వేగంగా వస్తున్న కారు మోటార్ సైకిల్ ని ఢీకొన్న కారణంగారావూరు గ్రామ నివాసి, సరస్వతి వెంకటేశ్వర్లు (54) మతి చెందిన సంఘటన తెలిసిందే. వెంటనే సిపిఎం నాయకులు ఆ గ్రామాన్ని సందర్శించి, వెంకటేశ్వర్లు మృతి పట్ల వారి కుటుంబానికి ప్రగాఢ సాన ుభూతిని తెలియజేశారు. గ్రామంలో సంతాప ఏర్పాటు చేశారు. సిపిఎం గుడ్లూరు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, చేవూరు సిపిఎం నాయకులు, నూతల పాటి వెంకటేశ్వర్లు ఇరువురి బ్రహ్మయ్య, ద న్యా సి పిచ్చయ్య, జన విజ్ఞాన వేదిక కందుకూరు డివిజన్ నాయకులు, బాసిన వెంకటేశ్వర్లు, అలం కారి విజయ్ కుమార్, గ్రామ పెద్దలు, ప్రసాద్, మురళి, సత్యనారాయణ రాజు, శ్రీహరి తదితరులు సంతాప సభలో మాట్లాడారు. కూడలి అయిన చేవూరుకు వెళ్లే రోడ్డు వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడం సరికాదన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం, ఎన్‌హెచ్ఎఐ వారు దృష్టిసారించాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

మాట్లాడుతున్ననాయకులు

వృద్ధురాలిపై దాడి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

వృద్ధురాలిపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేశారు. ఈ ఘటనలో వద్ధురాలికి తీవ్ర గాయాలయ్యాయి. మండలంలోని తోటపల్లి పంచాయతీ కామాక్షినగర్ ప్రాంతానికి చెందిన వృద్ధురాలు దారా పెంచలమ్మపై గుర్తు తెలియని వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. గాయపడ్డ వృద్ధురాలిని చికిత్స కోసం కుటుంబ సభ్యులు నెల్లూరులోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరి ంచుకొని పెంచలమ్మ ఇస్కపాలెంలో జరుగుతున్న ప్రత్యేక పూజల్లో పాల్గొని తిరిగి రాత్రి ఇంటికి వెళ్తున్న సమయంలో పోలీస్ స్టేషన్ సమీపంలో ఇద్దరు యువకు లు మోటార్ బైక్ పై వచ్చి దాడికి పాల్పడినట్లు బాధితు రాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు లో పేర్కొంది. కాగా సాక్షాత్తు పోలీస్ స్టేషన్ సమీపంలో ఈ దాడి ఘటన చోటు చేసుకోవడం గమనార్హం. ఈ ఘటన వెనుక గంజాయి బ్యాచ్ ప్రమేయం ఉంటుందని చర్చించుకుంటున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి గుడ్లూరు రూరల్ : మండలంలోని రామదూత ఆశ్రమం వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఉంది. ఆశ్రమానికి సమీపంలో ఉన్న చెరువులో పడి ఉంది. మృతునికి సుమారు 40 ఏళ్లు ఉంటాయి.నీలం, తెలుపు రంగు లైన్స్‌గల టీ షర్టు, నలుపు కాటన్ ప్యాంటు ధరించి ఉన్నాడు. గుడ్లూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆటో డ్రైవర్లుకు సూచనలుచేస్తున్నపోలీసులు

రోడ్డు భద్రత వారోత్సవాలు

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ : మండలంలోని తెట్టులో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా గుడ్లూరు సిఐ మంగారావు, ఎస్ఐ వై వెంకట్రావు తెట్టుపై ఫ్లైఓవర్ కింద ఆటో కార్మికులతో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. మద్యం సేవించి వాహనాలు చర్యలు ఉంటాయన్నారు. లైసెన్స్ లేకుండా వాహ నాలను నడిపితే కఠిన చర్యలు తప్పవన్నారు. వాహనాలకు సంబంధించిన రికార్డ్సు ఇన్సూరెన్స్ విధిగా ఉండాలని పరిమితికి మించి ప్రజలను ఎక్కించుకోరాదని వచ్చే పోయే సమయంలో ట్రాఫిక్ నిబంధనను పాటించాలని సిఐ రంగారావు, ఎస్ఐ వై వెంకట్రావు ఉన్నారు.

20 నుంచి కుష్టు వ్యాధి నివారణకు సర్వే

ప్రజాశక్తి-నెల్లూరు

ఈనెల జనవరి 20 నుంచి ఫిబ్రవరి 2వ 2025 తేదీ వరకు జిల్లా అంతటా ఇంటింటికి కుష్టి వ్యాధి సర్వే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిస్టిక్ లెప్రసీ ఎయిడ్స్, టిబి అధికారి డాక్టరు ఎస్‌కె ఖాదరవల్లి అన్నారు. గురువారం ఆయన జేఎన్ఆర్ కాలనీ, కపాటి పాలెం అర్బన్ ఆరోగ్య కేంద్రాలలో ఏఎన్ఎమ్స్ కి నిర్వహించిన ఒక్క రోజు శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధి సర్వే పకడ్బందీగా, విజయవంతంగా నిర్వహించాలన్నారు. లెప్రసీ వ్యాధిని ప్రారంభ దశలోనే కనుక్కుంటే వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చున్నారు. జేఎన్ఆర్ కాలనీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి మానస మరియు డాక్టర్ పర్వీన్ గార్లు కపాటి పాలెం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కళ్యాణ్, సి ఓ విజయలక్ష్మి డిపిఎంఓలు బీవీ సుబ్బయ్య వై రమణారెడ్డి రెండు యూపీఎస్సీల ఏఎన్ఎం లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు మంత్రి 'డోలా'పరామర్శ

ప్రజాశక్తి-కందుకూరు

ప్రకాశం జిల్లా శింగరాయకొండ మండలం, పాకల బీచ్ లో ముగ్గురు మతి, ఒకరు గల్లంతైన ఘటన పట్ల చేసిన మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, ప్రకాశం జిల్లా ఎస్పి ఎఆర్ దామోదర్ రావు.దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. కందుకూరు ఏరియా ఆసుపత్రిలో మతదేహాలను గురువారం పరిశీలించి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఓదార్చారు. ఈ సందర్భంగా మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ బీచ్ లో ముగ్గురు మతి చెందడం బాధాకరమన్నారు. మతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇటువంటి ఘటనలు పునరావతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని అధికారులు సూచించారు. ప్రజలు కూడా బీచ్ ల దగ్గర అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. మంత్రి వెంట ప్రకాశం జిల్లా డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, షేక్ రఫీ బెజవాడ ప్రసాద్ ఉన్నారు.

మతుల వివరాలు : కందుకూరు మండలం అనంతసాగరం గ్రామానికి చెందిన కొండా బత్తిన యామిని (16), పొన్నలూరు మండలం శివన్నపాలెం గ్రామానికి చెందిన నోసిన జెస్విక (15), నోసిన మాధవ (25) ఉన్నారు.

పరిశీలిస్తున్న ఆర్‌డిఒ

వివాదాస్పద భూమి పరిశీలన

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలంలోని చిన్న చెరుకూరుపంచాయతీ పరిధిలోని 231/4, 231/3 సర్వే నంబ ర్లలోని వివాదాస్పద భూమిని నెల్లూరు ఆర్‌డిఒ నాగ సంతోష్ అనూష గురువారం పరిశీలించారు. గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా వేసి పొలాల్లోకి వెళ్లేందుకు దారి లేకుండా చేశారని, అదే గ్రామా నికి చెందిన వేమరెడ్డి రాఘవరెడ్డి అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆ అధికారులు పట్టించుకోక పోవడంతో రాఘవ రెడ్డి హై కోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఇచ్చిన ఆదేశాల ను బేఖాతార్ చేస్తున్నా రంటూ వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు జో క్యం చేసుకొని అనధికార లేఔట్ లు క్రమబద్ధం చేసి తన పొలంలోకి దారి చూపాలని రాఘవరెడ్డి విజ్ఞప్తి చేశా రు. ఈ మేరకు ఆర్డీఓ వివాదాస్పద భూమిని పరిశీలించారు. ఆర్‌డిఒ సంతోష్ అనూష వెంట తాసిల్దార్ కష్ణ ప్రసాద్ ఉన్నారు.

అన్నదానం

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరులోని కమ్మపాలెంలోని అంకమ్మ దేవాలయం దగ్గర దామా రాములు వారి ఆధ్వర్యంలో అన్నదానం దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి పరిసర ప్రాంతాల గ్రామస్తులు చేరుకుని సహఫంక్తి భోజనం చేశారు. మండల రైతు సంఘం నాయకులు డ్రామా కష్ణయ్య పాల్గొని దాతలని నిర్వాహకులను అభినందించారు.

ఎంఎల్ఏను కలిసిన ఉద్యోగులు

ప్రజాశక్తి-కందుకూరు :ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరావును విద్యుత్ ఉద్యోగులు గురువారం కలిశారు. ఎంఎల్ఎ చేతులమీదగా తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం డైరీ ఆవిష్కరించారు.తెలుగు నాడు విద్యుత్ కార్మిక సంఘం నాయకులు కార్మికులు ఉన్నారు.

వైసిపి జిల్లా నాయకులకు సన్మానం

ప్రజాశక్తి-కందుకూరు :మండలంలోని మోపాడు వైసిపి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా నాయకత్వానికి గురు వారం సన్మానం నిర్వహించారు .వైసిపి జిల్లా జనరల్ సెక్రెటరీగా ఎన్నికైన తోకల కొండయ్య, జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, జిల్లా ఉపాధ్యక్షులు బిల్లా రమణయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీలు చీమల వెంకటరాజా, పాశం కొండయ్య, జిల్లా ఇంటిలెక్చువల్ సంఘం అధ్యక్షులు రావులకొల్లు బ్రహ్మానందం, సాంస్కృతిక విభాగం అధ్యక్షులు కందిరాజు సాంబశివరాజు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు కాపులూరి కష్ణ, ఉలవపాడు మండల అధ్యక్షులు నన్నెం పోతురాజు, కందుకూరు మండల అధ్యక్షులు ఈదర రమేష్ బాబు, పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, ఓలేటివారిపాలెం మండల అధ్యక్షులు అనుమోల లక్ష్మీ నరసింహంలకు సన్మానం నిర్వహించారు. నియోజకవర్గంలో పార్టీ అభివద్ధికి పాటు పడాలని పూలమాలలు వేసి సత్కరించి మెమొంటోను అందజేశారు. తొలుత దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్‌తోపాటు ఇంటలెక్చువల్ సంఘం జిల్లా అధ్యక్షులు రావులకొల్లు బ్రహ్మానందం మాట్లాడారు. గ్రామ పార్టీ అధ్యక్షులు కనపర్తి రమేష్, జడ్పిటిసి ప్రతినిధి తొట్టెంపూడి శ్రీనివాసులు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ప్రతినిధి ఇంటూరి మాధవరావు, మండల పార్టీ మాజీ అధ్యక్షులు గంగవరపు వెంకటరావు, సీనియర్ నాయకులు తోకల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. తోకల కొండయ్య స్పందన తెలియజేస్తూ తన పట్ల నమ్మకంతో ఉన్నత పదవునిచ్చిన పార్టీ జిల్లా, గ్రామ స్థాయి నాయ కత్వానికి ధన్యవాదాలు తెలిపారు. సంక్రాంతి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

వైఎస్ఆర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

మాట్లాడుతున్న ఎంఎల్ఏ ఇంటూరి నాగేశ్వరరావు

పలుచోట్ల పొలం పిలుస్తోంది..

ప్రజాశక్తి - గుడ్లూరు రూరల్ :అమ్మవారిపాలెం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి బి. రవికుమార్ అధ్యక్షతన పొల పిలుస్తోంది నిర్వహించారు. వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలు భాగంగా మండల వ్యవసాయ అధికారి బి. రవికుమార్ మాట్లాడారు. గుడ్లూరు గ్రామ వ్యవసాయ సహాయకులు కె.సౌభాగ్యవతి ఉన్నారు.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :సామూహిక ఎలుకల నివారణపై వ్యవసాయాధికారులు రైతులకు అవగాహన కలిగించారు. గురువారం తోటపల్లిగూడూరు మండలం మాచర్ల వారిపాలెం, వరకవిపూడి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాలు జరిగాయి. ఎంఎఒ వివి శిరీష రాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు ఎ రాజ్ కుమార్ పాల్గొన్నారు. ఆయన సామూహిక ఎలుకల నివారణ గురించి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా రైతులకు ఉచితంగా బ్రోమోడయోలిన్ ఎలుకల మందను సరఫరా చేశారు. వ్యవసాయాధికారి శిరీష రాణి అధికంగా యూరియా వాడకం వలన చీడపీడల బెడద ఎక్కువ అవుతుందన్నారు. గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

తోటపల్లి గూడూరులో..

ఎన్‌టిఆర్ వర్ధంతిని జయప్రదం చేయండి

ప్రజాశక్తి- కందుకూరు

పట్టణంలోని శ్రీ వెంగమాంబ కళ్యాణ మండపంలో గురు వారం కందుకూరు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ టిడిపి వ్యవస్థాపకులు, మాజీ సిఎం నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చనున్నట్లు తెలిపారు. ముందుగా జనవరి 18న శనివారం ఉదయం 10 గంటలకు పట్టణంలోని ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించి అనంతరం వెంగమాంబ కళ్యాణ మండపంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహి స్తామన్నారు. అనంతరం అన్నదానం తోపాటు పలు సేవా కార్యక్రమాలు ఉంటా యన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగిర్ల నాగరాజు, వటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, నాయకులు చిలకపాటి మధుబాబు చదలవాడ కొండయ్య ఉన్నారు.

హాజరు శాతాన్ని మరింత పెంచాలి

ప్రజాశక్తి-కోవూరు : పూర్వ ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల శాతాన్ని మరింత పెంచాల్సిన అవసరం ఉందని ఐసిడిఎస్ పీడీ సీహెచ్ సుశీలాదేవి అన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలోని పెళ్లకూరు కాలనీలో ఉన్న మూడు అంగన్వాడీ కేంద్రాలను గురువారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె చిన్నారులతో ఉదయం పాలు, గుడ్డు ఇచ్చారా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ప్రతి నెలా 10వ తేదీలోగా చిన్నారులకు సంబంధించిన ఎత్తు బరువు తూచి ఆన్లైన్ యాప్లో తప్పక నమోదు చేయాలన్నారు. ముఖ్యంగా కేంద్రాల పరిధిలోని గర్భిణులకు, బాలింతలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించడమే కాకుండా వారికి పౌష్టికాహారంపై మరింత అవగాహన పెంచేలా దృష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా కేంద్రాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల జ్ఞాపకశక్తిని పరిశీలించి వారిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో సీడీపీఓ జ్యోతి, సూపర్‌వైజర్ రాధిక, ఇఒ సునీత, అంగన్వాడీ కార్యకర్తలు ధనలక్ష్మి, నాగమ్మ, సుమతిలు ఉన్నారు..

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి-కోవూరు:మండలంలోని గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం కోలాహలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఎన్. సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ప్రస్తుతం యూరప్, అమెరికా, జర్మనీలలో ఉన్నత స్థానాల్లో స్థిరపడి ఈ సమావేశానికి హాజరు కావడం తమకెంతో గర్వకారణంగా ఉందన్నారు. కళాశాల పూర్వ విద్యార్థులు ఇటువంటి వాతావరణంలో కళాశాలతో తమకున్న అనుబంధాన్ని తెలియజేయడం తమకెంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను అభిప్రాయాలను జ్ఞాపకాలను తమ జూనియర్లతో పంచుకుని వారికి తగు మార్గనిర్దేశం చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు తాము సాధించిన విజయాలను వత్తి జీవితంలో తాము ఎదుర్కొంటున్న సవాళ్లను జూనియర్లకు వివరించి వారు విజయం సాధించే దిశగా సహకారం అందించాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ నందీప్‌కుమార్ మాట్లాడుతూ తమ కళాశాల పూర్వ విద్యార్థులు తమ ప్రతిభా నైపుణ్యాలతో కళాశాల అధ్యాపకులు అందించిన మార్గదర్శకంలో ఉత్తమ ఇంజినీర్లుగా విజయవంతమైన వ్యవస్థాపకులుగా ఎదిగి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి తమ అనుభవాలను జూనియర్లతో పంచుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ శ్రావణ్ కుమార్, అడ్మిషన్ డీన్ డాక్టర్ కుమార్, ప్లేస్మెంట్ అధికారి వై. దినకర్, విభాగాధిపతులు డాక్టర్ టి. రవికుమార్, కోఆర్డినేటర్లు వై. మురళీకృష్ణ, షేక్ హబీబ్ బాషా, సురేష్, శివనాగమణి, వసుంధర, సుకుమార్ అధ్యాపకులు ఉన్నారు.

బాలికలను చదివిద్దాం..రక్షిద్దాం

ప్రజాశక్తి-కావలి: సమాజంలో బాలికలను చదివి ద్దాం.. రక్షిద్దాం..అని కావలి ఎక్సైజ్ ప్రొహిబిషన్ శాఖ సిఐ శ్రీనివాసులు తెలిపారు.స్థానిక శాంతినగర్‌లోని జేమ్స్ బాలికల హోంలో యారం ప్రశాంతి పుట్టినరోజు సందర్భంగా చిన్నారులకు బియ్యం నిత్యావసర వస్తువులను గురువారం అందజేశారు.సిఐ శ్రీనివాసులు మాట్లాడుతూ బాలికలను చదివించి ఉన్నత విద్యను అభ్యసించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేసి బాలిక విద్యను ప్రోత్సహించాలని కోరారు. లోక్ అదాలత్, సభ్యులు ఎం.మాలకొండారెడ్డి మాట్లాడుతూ బాలికల రక్షణ కోసం ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ 1098, 181 హెల్ప్ లైన్ ద్వారా రక్షణ కూడా పొందవచ్చునని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ దేవిక,నోటి. ప్రసాద రెడ్డి, జేమ్స్ బాలికల హోం నిర్వాహకులు మార్క్, చిన్నా రులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందజేస్తున్న దృశ్యం

రోడ్డు భద్రతా మాసోత్సవాలు

ప్రజాశక్తి-కావలి:మనస్సు పెట్టి డ్రైవింగ్ చేస్తే, ప్రమాదాలను నివారించొచ్చని కావలి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ శ్రీధర్ పేర్కొన్నారు. ఎపిఎస్ ఆర్టీసీ కావలి డిపో గ్యారేజ్ ఆవరణలో గురువారం రోడ్డు భద్రతా మాసోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కావలి డిఎస్‌పి శ్రీధర్, ఒకటవ పట్టణ సిఐ ఫిరోజ్ ముఖ్య అతి థులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఎస్‌పి శ్రీధర్ మాట్లాడుతూ, ఇంటి సమస్యల ను ఇంటిలోనే వదిలేయాలని, స్టీరింగ్ పై చూపాలన్నారు. సురక్షితడ్రైవింగ్, విధానాలు పాటిం చకపోతే ప్రయాణికుల కుటుం బాలతో సహా డ్రైవర్ కుటుంబం కూడా సమస్యలకు, బాధలకు గురవు తుందన్నారు. అంతేకాక ఆర్టీసీ సంస్థ ప్రతిష్ట మసకబారు తుందని వివరించారు. కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివా సులు మాట్లాడుతూ, రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భం గా నెల రోజులపాటు వివిధ కార్యక్రమాల ద్వారా డ్రైవర్లకు అవగాహన కల్పిస్తామన్నారు. రోడ్డు ప్రమాదం నివారిం చడంలో బస్సు డ్రైవర్ పాటు సదరు బస్సు కండక్టర్ కూడా బాధ్యత ఉంటుందన్నారు. అదేవిధంగా బస్సు కండిషన్ నిర్వహణలో మెకానిక్ ల పాత్ర కూడాముఖ్యమ ని, అందువలన వారికి కూడా అవగాహన కార్యక్రమాలు, డ్రైవర్లకు వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) కల్పనా రెడ్డి సభను నిర్వహించ డంతో పాటు సిబ్బంది అధికారులతో భద్రతా ప్రతిజ్ఞను చేయించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజినీర్ (మెకానికల్) ఎస్‌కె ఖాదర్ మొహిద్దీన్, కావలి ఒకటవ పట్టణ ఎస్ఐ జానకి రామిరెడ్డి, జమాల్, ట్రాఫిక్ సూపర్‌వైజర్ ఎం. రామకృష్ణ, మెకానికల్ సూపర్‌వైజర్ శీనయ్య, డి.రవి ప్రకాష్, ఉద్యోగ సంఘనాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఎస్‌పి

పూర్వ వైభవానికి కృషి

ప్రజాశక్తి-బిట్రగుంట:పూర్వ వైభవానికి కృషి చేస్తానని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. బోగోలు మండలం విశ్వనాదరావు పేటలో యంగ్ లయన్స్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే కు యంగ్ లైన్స్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎమ్మెల్యే బహుమతులు అందజ శారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కష్ణారెడ్డి మాట్లాడుతూ ఎక్కడో ఉద్యోగాలు చేస్తూ జన్మభూ మిని గుర్తు పెట్టుకొని పండుగ సందర్భంగా ఇక్కడకు విచ్చేస్తూ, సంబరాలు నిర్వహిస్తున్న యంగ్ లైన్స్ సభ్యులకు అభినందనలు తెలిపారు. బోగోలు లో ప్రభుత్వ హాస్పిటల్, కేంద్రీయ విశ్వ విద్యాలయం ఏర్పాటుకు కషి చేస్తున్నామని తెలిపారు.

రైల్వే ఇండస్ట్రీస్ తీసుకురావడానికి కృషి చేస్తున్నామని, త్వరలోనే ఇది నెరవేరనుందని తెలిపారు. రాబోయే రోజుల్లో బోగోలు, విశ్వనాధరావుపేట కలిపి మున్సిపాలిటీలో అయ్యే అవకాశం ఉందని, ఆ దిశగా అభివద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో బోగోలు మండల టీడీపీ అధ్యక్షులు మాలేపాటి నాగ్వశ్వరరావు, సర్పంచ్ గండూరి మంజుల, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ వర్ధంతిని విజయవంతం చేద్దాం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ మాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు సినీ, రాజకీయ రంగాలలో ధ్రువతారగా వెలిగి తెలుగువారి కీర్తిని ఖండంతరాలకు విస్తరించిన కీర్తిశేషులు "నందమూరి తారక రామారావు" వర్ధంతి సందర్భంగా భారీ ఏర్పాట్లను ఆత్మకూరు మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ నాయకులు.ఈనెల 18వ తేదీ ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉదయం 9 గంటలకు రక్తదాన శిబిర కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు, రక్తదాన శిబిరంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం అనంతరం ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్ర మంలో తెలుగుదేశ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, ఎన్టీఆర్ అభిమానులు, తెలుగుదేశం, జనసేన, కూటమి కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు..

పలుచోట్ల పొలం పిలుస్తోంది..

ఆత్మకూరులో

ఎఎస్‌పేటలో

ఉదయగిరిలో

విడవలూరులో

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని పెద్ద అబ్బీపురం గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో మండల వ్యవసాయ అధికారిని టి రజిని ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమంలో వరిలో ఆకుముడత, కాండం తొలుచు పురుగు నివారణ చర్యలు వివరించారు. ఎలుకల నివారణ కొరకు బ్రోమో డయాల్ ను బియ్యపు నూకలు, వంట నూనెను కలిపి సామూహికముగా వినియోగించడం వలన సమర్థవంతంగా ఎలుకలను, నివారించ కలిగి పంట నష్టం తగ్గించవచ్చునని తెలియజేశారు.

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని చౌక చర్ల గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం గురువారం మండల వ్యవసాయ అధికారి పి. వెంకట కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పొలంలో ఎలుకలను నివారించుటకు బ్రోమోడా య్ లిన్ మందును 100 గ్రాములు ప్యాకెట్ 20 ఎలుకలను నివారిస్తుందన్నారు. రైతులు ఈ మందును పొలంలో ఉపయోగించుకొని ఎలుకలను నివారించుకోవచ్చని తెలియజ శారు. కార్యక్రమంలో రైతులు వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి

మండల పరిధిలోని కృష్ణంపల్లి, శకునాలపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ అధికారి ఆంజనేయులు నాయక్ పాల్గొని క్షేత్రస్థాయిలో ఉలవ వరి పంటలను గురువారం ఆయన పరిశీలిం చారు. అనంతరం వరిలో ఉల్లికోడు ఆకు ముడత ఉదతంగా ఉండటం గమనిం చారు.దీనిపై సస్య రక్షణ చర్యలు పాటించాలని రైతులను కోరారు.అదే విధంగా కొన్ని సలహాలు సూచనలు క్షేత్రస్థాయిలో వివరించారు.మండలంలోని రైతులందరూ రబీ సీజన్లో వేసిన పంటలను తప్పనిసరిగా గ్రామ వ్యవసాయ సహాయకులుచే ఈ - పంటను నమోదు చేయించుకోవాలని కోరారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మండలంలోని కరటం పాడు గ్రామంలో వరి పంట సాగును వ్యవసాయ అధికారులు పరిశీలించారు. అందులో భాగంగా వరి సాగులో 1638 రకం సాగు చేశారు. నవంబర్ 15 కంటే ముందుగా రైతులు నారు పోసి నాటుటను బట్టి పంట ఎదుగు దల లో వ్యత్యాసం ముందుగా ఎన్నో రావడం, దుబ్బాలో ఉన్న చిలకలు(బిర్రు పొట్ట, చిర్రుపొట్ట) వివిధ దశలో ఈత గడ్డం జరిగిందని తెలిపారు. పై సమస్యల పరిష్కరించడానికి గాను యూరియా 30 కిలోలు పటాస్ 15 కిలోలు ఐదు రోజులు వ్యవధిలో రెండుసార్లు వాడాలని నెల్లూరు వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్త శ్రీలక్ష్మి(ప్లాంట్ బ్రీడర్) సూచించారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు మారుతీ దేవి, సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మీ మాధవి, ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాం కులు వి.దేవసేనమ్మ పాల్గొన్నారు.

వైసిపి కార్యకర్తలకు అండగా ఉంటా

ప్రజాశక్తి-ఉదయగిరి

నియోజకవర్గంలోని వైసిపి ప్రతి కార్యకర్తకూ అండగా ఉంటానని నియోజకవర్గ ఇన్‌ఛార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం బ్రాహ్మణపల్లి లోని ఆయన స్వగృహంలో కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అరాచకాలు ఎక్కువ అయ్యాయని దానిని తట్టుకొని నిలబడాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా తప్పుడు కేసులు బనాయించి పార్టీ కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేయడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. గతంలో ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు ఇంటికి వచ్చేయని కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాల ఊసు లేదని అభివృద్ధి పేరుతో ప్రజలను వంచిస్తున్నారని తెలిపారు. అభివృద్ధి ఎక్కడా కనిపించడం లేదని విమర్శించారు. చర్యకు ప్రతి చర్య ఉంటుందని అది అందరూ గుర్తించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలోనే ఉదయగిరి లో నూతన గృహాన్ని నిర్మించుకుంటున్నామని ఇకనుంచి పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో యువ నాయకులు మేకపాటి అభినవ్ రెడ్డి మాజీ సొసైటీ అధ్యక్షులు మూలే వినయ్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు చేజర్ల సుబ్బారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ అలీ అహ్మద్, మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, అక్కి భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ గొల్లపల్లి తిరుపతి, 8 మండలాల జెడ్‌పిటిసి సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్ననియోజకవర్గ ఇన్‌ఛార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి

కావలిలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కావలి.: సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల ను జయప్రదం చేయాలని గురు వారం అందుకు సంబంధించిన వాల్ పోస్టర్లను సిపిఎం ఆఫీసులో నాయకులు విడుదల చేశారు.అనంతరంసిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ సిపిఎం 27వ రాష్ట్రమహాస భలు ఫిబ్రవరి 1, 2, 3 తేదీలలో నెల్లూరు నగరంలోజరగబోతున్నాయన్నారు.47 సంవత్సరాల తర్వాత నెల్లూరు నగరంలో ఈమహాసభలు జరగడం మంచి పరిణామం అన్నారు.ఈ మహా సభలలో రాబోవు రోజులలో ప్రజలు, కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం ముఖ్యంగా దేశ ప్రయోజనాలను రాజ్యాంగహక్కులను సాధించు కునేందుకు మహాసభలు తోడ్పడ తాయన్నారు.ఈ మహాసభలు విజయవంతం అయ్యేందుకు ప్రజలు సహాయ సహకారాలను అందించా లన్నారు.ఫిబ్రవరి మూడవ తేదీన విఆర్ సి గ్రౌండ్ లో జరిగే బహిరంగ సభకు ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని, సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు పి.తిరుపాలు, వై.కృష్ణమోహన్, బి.కృష్ణయ్య, షేక్.మస్తాన్, వి. బాబు రావు తదితరులు పాల్గొన్నారు.

ఇందుకూరుపేటలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట:

ఫిబ్రవరి 1 2 3 తేదీలలో జరిగే సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు అన్నారు. గురువారం ఇందుకూరుపేటలో మహాసభల వాల్‌పోస్టర్‌ను సిపిఎం నేతలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది ప్రముఖులు పుట్టిన పురిటిగడ్డ నెల్లూరులో సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు జరగడం సంతోషకరమన్నారు. ప్రజా సమస్యలపై సిపిఎం ఎప్పటికప్పుడు తన గొంతుకను వినిపిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో జిల్లాలోని పలు రిజర్వాయర్ల ఆధునీకరణ పనులకు నిధులు కేటాయించాలని, ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నడికుడి శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ ను వెంటనే పూర్తి చేయాలని, కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్ తిరిగి ప్రారంభించాలన్నారు. టిడ్కో గృహాలను లబ్ధిదారులకు వెంటనే అందజేయాలన్నారు. తదితర డిమాండ్లను పరిష్కరించాలన్నారు.కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోనేటి వెంకయ్య, సిఐటియు మండల అధ్యక్షులు చాన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంటు ప్రారంభం

ప్రజాశక్తి-దుత్తలూరు: మండలంలోని కొత్తపేట గ్రామం లో సంక్రాంతి సందర్భంగా ఈనెల 11వ తేదీన శనివారం మండల కన్వీనర్ పేలపూడి వెంకటరత్నం, ఎంపీటీసీ తాళ్లూరి దయానందం గ్రామంలోని యువతకు క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం జరిగింది. గురువారం ఫైనల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ ఫైనల్స్ లో కొత్తపేట గ్రామానికి చెందిన విన్నర్, రన్నర్ కప్ విజేత గా నిలిచారు. అనంతరం ప్రైజ్ మనీని స్పాన్సర్ చేసిన దాతలు మొదటి ప్రైజ్ స్పాన్సర్ గా ఎదుపాటి మాల్యాద్రి, రెండవ స్పాన్సర్ గా మద్దినేని వెంగళరావు మరియు పోలినేని వెంకటేశ్వర్లు చేయగా టోపీస్ స్పాన్సర్ ఎంపీటీసీ తాళ్లూరి దయానందం, పచ్చవ వెంకటేశ్వర్లు, నాగోతు బసవయ్య, టీషర్ట్స్ స్పాన్సర్స్ కుక్కపల్లి బ్రదర్స్ అలాగే చెరుకూరు బ్రదర్స్ పాల్గొని, ప్రైజెన్స్ కొత్తపేట ఐటిడిపి కో ఆర్డినేటర్ వెంగళరావు ఇచ్చారు.

టీడీపీ శాశ్వత సభ్యత్వం

ప్రజాశక్తి-కావలి :కావలి పట్టణం ముసునూరుకు చెందిన తెలుగుదేశం నాయ కుడు సింగమనేని శేషగిరి తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్నారు. గురు వారం లక్ష రూపాయలు చెల్లించి, సభ్య త్వాన్ని తీసుకున్నారు. సభ్యత్వ కార్డును కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆయన అందుకున్నారు. శాశ్వత సభ్యత్వం తీసుకున్న శేషగిరిని శాసన సభ్యులు అభినందించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-దుత్తలూరు :స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో గురువారం అత్యంత ఆత్మీ యులు, జిల్లా ఉపాధ్యక్షులు కె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్ర మంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మణి, ఇందూరు పల్లి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-కలిగిరి :మండలం లోని క్రిష్ణా రెడ్డిపాలెంలో సంక్రాం త్రి సందర్భంగా గ్రామంలోని కే ఆర్ పి 1, కే ఆర్ పి 11 రెండు జట్లు మధ్య క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. కె ఆర్ పి లెవెల్స్ గెలుపు పొం దారు. ఈ టోర్నమెంట్ లో గెలిసిన వారికి ఫస్ట్ ప్రైజ్ రూ.15వేలు రెండో బహుమతి రూ.7వేలుగా నిర్ణహిం చారు. నాలుగు రోజుల నుండి జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ లో చివరి రోజు ఆడి గెలిపొందిన కే ఆర్ పి 11 జట్టుకు పదిహేను వేలు రూపాయలు, టోర్నమెంట్ కప్ అందజేయడం జరిగింది. కార్యక్ర మం లో యువ నాయకుడు మల్లారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.


ఘర్షణ పడుతున్న దృశ్యం

భూవివాదంలో పలువురికి గాయాలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని బాట గ్రామంలో ప్రభుత్వ భూవివాదంలో ఇరుగ్రూపుల మధ్య జరిగిన వివాదం ఘర్షణలకు దారితీసింది. ప్రభుత్వ భూమి మా అధీనంలో ఉందంటూ ఇరువురు ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడంతో ఏడుగురికి గాయాలయ్యాయి .రక్త గాయాలైన వారిని చికిత్స నిమిత్తం ఆత్మకూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రత్యర్థి వర్గం వారు మమ్మల్ని ట్రాక్టర్ తో ఢీకొట్టి గాయపరిచారన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతూ ఏదో క చోట ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయి.వీటిని అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

సభ్యత్వం అందజేస్తున్న ఎంఎల్‌ఎ కాకర్ల

టిడిపి సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-వరికుంటపాడు : ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సమక్షంలో వరికుంటపాడు మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోలుబోయిన శ్రీకాంత్ యాదవ్ లక్ష రూపాయలు చెల్లించి శాశ్వత తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని తీసుకున్నారు. ఈ శాశ్వత సభ్యత్వాన్ని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ద్వారా అందుకున్నారు. శాశ్వత సభ్యత్వం తీసుకున్నటువంటి శ్రీకాంత్ యాదవ్ ను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అభినందించారు. కనియంపాడు గ్రామంలో సుమారు 400 పైచిలుకు సభ్యత్వాలు చేయించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, జడ్పిటిసి రావెళ్ల నాగేంద్ర, వడ్లమూడి నాగేంద్ర, పోకా మహేశ్వరరావు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నియమ నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్:డిపోలో డ్రైవర్లు రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాములు అన్నారు. గురువారం పట్టణంలోని డిపో గ్యారేజ్ ప్రాంగణంలో డిపో మేనేజర్ కరి మున్నీ సాతో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహించారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాములు ఈ సందర్భంగా రోడ్డు భద్రత మాసోత్సవాలు పై వివరించారు. డిపోలో డ్రైవర్లు రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని , గ్యారేజ్ స్టాఫ్ ప్రతిరోజూ బస్సుల టైర్, బ్రేక్స్ సిస్టమ్, గ్లాస్ , లైట్స్, సిస్టమ్స్ అన్ని చెక్ చేసి పంపవలెనని వివరించారు.కార్యక్రమంలో ఏటీఎం సిహెచ్ రాజకుమార్ ఎఎంఎఫ్ బాబురావు పాల్గొన్నారు.

విలేకరు రబ్బాని ఆత్మహత్య

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలం పరిధిలోని అనుమసముద్రం గ్రామంలో కుటుంబ కలహాలతో ఓ ప్రయివేట్ ఎలక్ట్రానిక్ మీడియా సంస్థ లో పనిచేస్తున్న రిపోర్టర్ సయ్యద్ రబ్బాని (29) ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల సమాచారం మేరకు..రబ్బానికి వివాహమై ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఈ నేపథ్యంలో భార్యతో గొడవ పడడంతో ఆమె బయటికి వెళ్లడం వెను వెంటనే ఆత్మ హత్య చేసుకోవడం జరిగింది.ఈ సంఘటనతో వృద్ధాప్యంలో ఉన్న తన తల్లిదండ్రుల ఆవేదన చూపరులకు హృదయ విదారకరంగా మారింది. ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. స్థానిక పోలీస్ స్టేషన్ వారు కేసు నమోదు చేసి, పోస్టు మార్టం అనంతరం రబ్బాని భౌతికకాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆయన అంత్యక్రియలకు ఆత్మకూరు నియోజకవర్గంలోని సహ రిపోర్టర్లు, రబ్బానీ పనిచేస్తున్న సంస్థ యాజమాన్యం సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను గురువారం ఇఒపిఆర్‌డి శ్రీనివాసులు ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కూడా చెత్తాచెదారాలను ఎక్కడంటే అక్కడ పడవేయకుండా పంచాయతీ ఏర్పాటు చేసిన చెత్త కుండీలను ఉపయో గించుకోవాలన్నారు. ఇటీవల జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయభారతి ఆకస్మిక తనిఖీలతో కోవూరు పంచాయతీ పరిధిలో పారిశు ధ్యం మననీయంగా మెరుగుపడింది.

విష జ్వరాలు ప్రబలకుండా చర్యలు

ప్రజాశక్తి-వింజమూరు

మండల పరిధిలోని బత్తిన వారి పల్లి గ్రామంలో ఇటీవల సీజనల్ వ్యాధులతో గ్రామంలో అందరూ జ్వరాల బారిన పడ్డారు. అందులో భాగంగానే ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వైద్య అధికారులు గ్రామంలో పర్యటించి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగానే ఆ గ్రామంలో మురుగు కాలువలను శుభ్రం చేసి శానిటైజేషన్ చేశారు. వాటర్ ట్యాంకులలో క్లోరినేషన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామం లోని ప్రజలందరికీ అంటు వ్యాధులు ప్రబలకుండా సీజనల్ వ్యాధులపైన సూచనలు, సలహాలు అందజేశారు.

ఘనంగా అన్నదానం

ప్రజాశక్తి-కోవూరు

కోవూరులోని ప్రధాన రహదారిలో వెలసి ఉన్న శ్రీ చెన్నకేశవ స్వామి- దేవస్థానం ప్రాంగణంలో సంక్రాంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా గురువారం ఆలయంలో పడుగుపాడు. సహకార సొసైటీ సీఈఓ గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ స్థాయిలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ సీఈఓను ఆలయ మర్యాదలతో స్వాగతించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సొసైటీ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నెల్లూరులో పారిశుధ్యం అధ్వానం

ప్రజాశక్తి-నెల్లూరు:నెల్లూరులో పారిశుధ్యంఅధ్వానంగా ఉంది.నెల్లూరు నగరంలోని ఆత్మకూరు బస్టాండ్, స్టౌన్‌హౌస్‌పేట, పప్పుల వీధి, నవాబుపేట, తదితర ప్రాంతాల్లో పారిశుధ్యం అధ్వానంగా ఉంది. మురుగు కుప్పలు కుప్పలుగా ఉంది. ఆత్మకూరు బస్టాండ్‌లో ముక్కులు మూసుకునే పరిస్థితి ఉంది. ఇకనైనా సంబంధిత అధికారులు పారిశుధ్య మెరుగునకు కృషిచేయాల్సి ఉంది.

CHANGE OF NAME

I, **KATA.SUNEETHAMMA,** W/o: **KATA VIJAYA SEKHAR REDDY**, No: 632315G RANK EX carporal from Indian Airforce. residing at Flat. No:303, Jasmine Homes, beside Dr.K.K.R Gowtham concept School, Magunta Layout, A.K.Nagar post, Nellore-524003, AP. In my husband's service records my name mentioned as **KATA.SUNEETHA** which is mistakenly mentioned after inlieu of my actual name **KATA. SUNEETHAMMA** there by this publication is made for change of my existing name as **KATA SUNEETHAMMA** from **KATA SUNEETHA** and henceforth I'm being called as **KATA. SUNEETHAMMA** by Virtue of this publication. Yours **KATA SUNEETHAMMA,** Mobile No: **8374055109.**

CHANGE OF NAME

I, **CHENNA VANI** (Before Marriage) wife of CHAVALA MURALI KRISHNA residing at GOPANNAPALEM Village, Jaladanki Mandal, SPSR Nellore Dist. A.P. hereby declare that I have changed my name as

CHAVALA SATYAVANI
(After marriage)
Henceforth, I Will be known as
CHAVALA SATYAVANI.

IN THE COURT OF THE PRL JUNIOR CIVIL JUDGE, GUDUR
I.No 254 / 2024
O.S No 278 /2023
Chennuru.Kodandarami Reddy
.... **Petitioner/Plaintiff**
V.S
1.Katta.Venkateswarlu (Died)
2.Katta.Dharmamma and others
....Respondents/Proposed Defendants
Notice to Respondent/Proposed defendant No 5
Katta.Padma, D/o late Katta.Venkateswarlu Kodandaramapuram, Manubolu Village, Manubolu Mandal, SPSR Nellore Dt.

Whereas the petitioner filed the petition before the court for implead you as defendant No 5 in the suit for proper adjudication of the suit as the original borrower Katta.Venkateswarlu was died leaving behind you as one of his legal heirs and his estate was holding and enjoying by you along with other legal heirs. As such you are hereby directed to appear before the Hon'ble court on 4th day of February 2025 at 10-30 A.M either personally or through advocate and give answers accordingly. If you are failed to comply the orders of the Hon'ble court, the matter will be decided in your absence.

S.GANGI REDDY, M.A,B.L
Advocate for the petitioner/plaintiff
Cell No :9440658156

IN THE COURT OF THE PRL JUNIOR CIVIL JUDGE, GUDUR
I.No 184 / 2024
O.S No 264 /2023
Kapuluru.Radhika ....**Petitioner/Plaintiff**
V.S
1.Katta.Venkateswarlu (Died)
2.Katta.Dharmamma and others
....Respondents/Proposed Defendants
Notice to Respondent/Proposed defendant No 5
Katta.Padma, D/o late Katta.Venkateswarlu Kodandaramapuram, Manubolu Village, Manubolu Mandal, SPSR Nellore Dt.

Whereas the petitioner filed the petition before the court for implead you as defendant No 5 in the suit for proper adjudication of the suit as the original borrower Katta.Venkateswarlu was died leaving behind you as one of his legal heirs and his estate was holding and enjoying by you along with other legal heirs. As such you are hereby directed to appear before the Hon'ble court on 5th day of February 2025 at 10-30 A.M either personally or through advocate and give answers accordingly. If you are failed to comply the orders of the Hon'ble court, the matter will be decided in your absence.

S.GANGI REDDY, M.A,B.L
Advocate for the petitioner/plaintiff
Cell No :9440658156